కాంగ్రెస్ వస్తే మళ్లీ బీదు భూములే

కాంగ్రెస్‌ఓ ఓటేస్తే రైతులకు పాత కష్టాలు తప్పవు. పంట పండించుకునే పరిస్థితులు ఉండవు. మళ్లీ బీదు భూములే దర్శనమిస్తాయి. కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయం మీద సరైన అవగాహన లేదు. ఆ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు. వ్యవసాయానికి 3 గంటలు కరెంట్ సరిపోతదని, 10హెచ్‌పీ మోటర్లను వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని చెప్పిన రేవంత్‌రెడ్డికి కనీస జ్ఞానం లేదు. కనీసం 10 నుంచి 12 మంది రైతుల మోటర్ల విద్యుత్ కనెక్షన్లు ఒక 50 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఆధారపడి ఉంటాయి. అదే 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ అయితే 6 నుంచి 7 మోటర్లు ఉంటాయి. అవి కూడా 9, 5హెచ్‌పీ మోటర్లు మాత్రమే. కానీ, ఒక్క వ్యవసాయ బావి వద్ద 10హెచ్‌పీ మోటరు పెడితే ఎలా సాధ్యమైతది. ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ తక్కువ ఉండడంతో రైతుల మోటర్లు కాలిపోతయ్. మళ్లీ కరెంట్ కష్టాలు వస్తయి.

-కొమ్ము ల కరుణాకర్‌రెడ్డి, రైతు, సదాశివపల్లి (మానకొండూర్)

రేవంత్‌రెడ్డి ఏవో ఉత్తి మాటలు చెప్పిండు

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే రైతులు ఆగమైతరు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేనట్టుంది. ఏవో నోటికొచ్చిన ఉత్తి మాటలు చెప్పిండు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల పాలనలో రైతులు కేవలం 5 హెచ్‌పీ మోటర్లు అంతకంటే తక్కువ మోటర్లు పెట్టి వ్యవసాయం చేసేటోళ్లు.

అలాంటి చిన్న మోటర్లకే బావుల్లో నీరు ఉండక మోటర్లు మొత్తం కాలిపోయేవి. పైగా అప్పుడు న్యాయమైన కరెంటు ఉండేది కాదు. అప్పుడు కరెంటు ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదో ఎవరికీ తెల్వదు. కరెంట్ రాగానే రైతులు మొత్తం ఒకేసారి మోటర్లు వేయడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయేది. వాటిని రైతులే తీసుకుపోయి రోజుల తరబడి కాపు కాస్తు మరమ్మతులు చేయించుకునేది. రైతులు రోజుల తరబడి దుకాణం చుట్టూ తిరిగి తిప్పులు పడేటోళ్లు. రేవంత్‌రెడ్డి చెప్పినట్టు 10 హెచ్‌పీ మోటర్ పెడితే కనీసం గంట కూడా నడువది. ఎంత పెద్ద బావి అయిన సరే గంటలోపే మొత్తం బావిలో నీళ్లన్నీ ఎత్తిపోస్తుం. ఇప్పుడు మోటర్లకు మీటర్లు పెడతమంటున్రు. చచ్చినా కాంగ్రెస్, బీజేపీ మాట నమ్మం. నమ్మితే మళ్లీ మా బతుకులు ఆగం చేస్తరు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్నింటినీ మరిచిపోయిన రైతులమంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నం. కేసీఆర్ వెంటే ఉంటం.

-ఎల్లాల లచ్చిరెడ్డి, రైతు, పారువెల్ల (గన్నేరువరం)

మీటర్లు పెట్టెటోళ్లను నమ్మం

మూడు గంటల కరెంటుపై కాంగ్రెసోళ్లు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతుర్రు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వ్యవసాయానికి మూడు గంటల కరెంటిచ్చి, మోటర్లకు మీటర్లు పెడితే రైతులంతా రోడ్డున పడుతరు. రైతులు సుఖంగా ఉండడం కాంగ్రెసోళ్లకు ఇష్టం లేదు. 10 హెచ్‌పీ మోటర్ వాడితే లోవోల్టేజ్ ఏర్పడి మోటర్లు కాలిపోతయ్. అక్కరురాని ముచ్చట్లు చెప్పడం కాదు. రైతులకు ఏమైనా పాయిదా ఉండేటట్టు ఆలోచన చేయాలె. వాళ్లను అస్సలు నమ్మం.

-కేశబోయిన రాజయ్య, బోర్నపల్లి(పూజజూరాబాద్)

మూడు గంటలు సరిపోదు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తయ్. వాళ్లు మూడు గంటల కరెంట్ చాలంటున్నరు. ఇలా ఇచ్చే కరెంట్ రైతులకు ఏ మాత్రం సరిపోదు. నాకు రెండెకరాల పొలం ఉంది. ఈ మూడు గంటల కరెంట్‌తో ఎట్ల పారుతది. తెలంగాణ వచ్చినంకనే కరెంట్ కష్టాలు పోయినయ్. మళ్లీ కాంగ్రెసోళ్లు చెబుతున్న మాటలను బట్టి చూస్తే ఆనాటి రోజులు గుర్తుకు వచ్చి భయమేస్తంది. ఎప్పుడో అర్ధరాత్రి గంట, రెండు గంటలు ఇచ్చే కరెంట్‌తో చాలా ఇబ్బందులయ్యేవి. కరెంట్ కష్టాలతో కొంతమంది ఎవుసం వదిలేసిన సందర్భాలు కూడా ఉన్నయ్. సీఎం కేసీఆర్ హయాంలోనే రైతులు చాలా సంతోషంగా ఉన్నరు. 24 గంటల పాటు ఇస్తున్న కరెంట్‌తో రైతులు అవసరమైన సమయంలనే నీళ్లు వాడుకొనే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి రైతుల్లో లేదు.

- జి లక్ష్మయ్య, కొండాపూర్ (కొత్తపల్లి)

మీటర్లు పెట్టే కాంగ్రెస్ మాకెందుకు?

- ఒకలు మీటర్లు పెట్టుమంటరు
- వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
- ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్రు
- ఇన్ని రోజులు కేసీఆర్ చెప్పే ఏమో అనుకున్నం
- మాకు అర్థమైతంది
- కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం
- కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'కాంగ్రెస్‌కు ఓటేస్తే బాయిలకాడ మీటర్ల పెడుతరని మాకిప్పుడు అర్థమైంది. నిన్నటి బీజేపీ కేంద్ర మంత్రి నిర్మలమ్మ కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం టీవీల్లో జూసినం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బాయిల కాడ మీటర్లు పెట్టడానికి అక్కడి ప్రభుత్వాలు ఒప్పుకున్నట్లు వార్తలు జూసినం. ఒక్క కేసీఆరే దీన్ని వ్యతిరేకించినట్టు కేంద్ర మంత్రి చెప్పింది. పాపం కేసీఆర్ ఇన్నాళ్లూ మీటర్ల మాట చెప్తే ఏమో అనుకున్నం. కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాటలు నిజం కావొచ్చనుకున్నం. కానీ, ఇప్పుడు అసలు రంగు బయటపడ్డది. ఇంకా నయం. ఎలక్షన్ తర్వాత అయితే మోసం జరిగేది' అని జిల్లా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏదేమైనా తమ మంచికే జరిగిందని, ఇప్పుడు తమకు పూర్తిగా అర్థమైందని చెబుతున్నారు. రైతుల మీద కేసీఆర్‌కు ఎంతో ప్రేమ ఉన్నదని, తమ బతుకు దెరువు కోసం కేంద్రంతోనే కొట్లాడిన కేసీఆర్‌కు కాకుండా ఇంకెవరికి ఓటేస్తామని, బరాబర్ కారు గుర్తుకే ఓటేస్తామని స్పష్టం చేస్తున్నారు. 'అవ్వా ఇన్ని అబద్దాలా..? మేం మీటర్లు పెడుతం అనలేదని బీజేపోళ్లు, మేం ఏ రాష్ట్రంలో మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని కాంగ్రెసోళ్లు ఇప్పటి వరకు చెప్పిన్రు. మమ్మల్ని నమ్ముంటే ప్రయత్నం చేసినం. మాయమాటలతో మమ్మల్ని మోసం చేసేతందుకు మాసినిన్రు. మరి ఇప్పుడు అసలు గుట్టు బయట పడ్డది' అని మండిపడుతున్నారు. ఇవన్నీ మాస్తే ఎవరేం చెప్పినా వినిపించుకునేది లేదని, తమకు 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇస్తూ ఆసరా అవుతున్న కేసీఆరోకే అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కరెంటుతోపాటు బావుల కాడ మోటర్ల బిగింపు విషయంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలు బీజేపీ కాంగ్రెస్ వ్యవహార శైలిని బట్టబయలు చేసిన నేపథ్యంలో రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

మూడు గంటలిస్తే మళ్లీ మునుగుడే

మూడు గంటల కరెంటిస్తే రైతులంతా మళ్లీ ఎన కటి బాట పట్టుడే. ఇష్టమచ్చినప్పుడు సచ్చి చేస్తే బాయిలకాడికే పోయి ప్రమాదాల బారిన పడుతరు. అటు ట్రాన్స్‌ఫార్మర్లు, ఇటు మోటర్లు కూడా కాలిపోతయి. ట్రాన్స్‌ఫార్మర్ కోసం వేలకు వేల రూపాయలు కరెంటోళ్ళకియ్యాలె. మోటర్లు కాలిపోతే వేల రూపాయలు వెట్టి మళ్ల వైండింగ్ చేయించాలె. పెట్టుబడి తీసుకునుడు పోయి, ఉల్టా మేమే పెట్టుబడి పెట్టాలె. ఇప్పుడు ఐదెకరాల పొలం పారుతుంటే, అప్పుడు వాళ్ళిచ్చే కరంటుతో ఎకరం పొలం కూడా పారది. దీంతోని రైతులమంతా పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పుల పాలు కావాల్సి వస్తది. మళ్ల ఎవ్వసం చేయ డానికి పెట్టుబడి దొరుకక, తెచ్చిన అప్పులు తీర్చలేక నిండా మునుగుడే అయితది. మళ్లీ ఎనుకటి లెక్క భూములన్నీ పడావు పడతయి. మేమంతా బతుకదెరువు కోసం ఇతర ప్రాంతాలకు పోవాల్సి వస్తది. మేమోకాడ, మా కటుంబమోకాడ అన్నట్లుగా మారుతది. మాకు ఇప్పుడున్నట్లుగానే కరెంటు కావాలె. సొకర్యాలు కల్పించాలె.

- దాడి లక్ష్మణ్, రైతు, ముగ్దుంపూర్ (కలెక్టరేట్)

కరెంటు కోసం ఎదురుచూడాల్నా?

గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటుకు ఎంత ఇబ్బంది ఉండేది. కరెంటు కష్టాలతో సతమతమయ్యేది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా నిరంతరం కరెంటు ఇస్తుండడంతో మాకు ఇష్టమున్నప్పుడు వెళ్లి కరెంటు మోటర్ పెట్టుకుంటున్నం. కాంగ్రెస్ నాయకులు రైతులకు 3 గంటల కరెంటు సరిపోతుందంటున్నరు. వాళ్ల మాటలు నమ్మితే మళ్లి నాటి ఇబ్బందులు మళ్లి పస్తయి. ఇప్పుడు కరెంటు పెట్టుకుని ఏదైనా పనిఉంటే చేసుకుంటున్నం. వాళ్లిచ్చే మూడు గంటల కరెంటు కోసం ఎదురుచూడాల్నా? మళ్లీ సీఎం కేసీఆరే రావాలి.

- ఓరుగంటి అంజిరెడ్డి, రైతు, చింతలపల్లి(సైదాపూర్)

గంటల లెక్క కరెంట్ సరిపోదు

ఎవుసానికి గంటల లెక్క కరెంట్ ఇస్తామని కాంగ్రెసోళ్లు చెప్పడం మంచిగా లేదు. 3 గంటలు కరెంట్ ఇస్తే ఎన్ని మడులు పారతయో వాళ్లకు తెలువదు. ఎన్‌టీఆర్ తరువాత రైతులకు మంచి సవులత్ చేసింది కేసీఆర్ సారే. అందుకే మళ్లీ కేసీఆర్ సారే రావాలి. కాంగ్రెసోళ్లకు ఓటు వేయద్దు.. ఆగం కావద్దు. కేసీఆర్ సారు రాక ముందు చాలా ఆగమైనం. మళ్ల అట్లాంటి రోజులు రావద్దనుకుంటున్న. అంతకు ముందు ఇండ్లల్ల నక్కగా కరెంట్ ఉండకపోతుండే. అయినా ఒక్కరోజు ఇండ్ల కాడి కరెంట్ బిల్లు కట్టకపోతే కరెంట్ పీకేసేంద్రు. పాలాల కాడా కరెంట్ ఎప్పుడత్తదో, ఎప్పుడు పోతదో తెలువదే పోతుండే. కరెంట్ కోసం పాలాల వద్ద జాగరం చేసిన రోజులు ఉన్నయి. ఇప్పుడు ఆ కట్టాలు తప్పినయ్. మళ్లీ కేసీఆర్ సారు అత్తేనే అన్ని సవులతలు ఉంటయ్.

- గడ్డం రాజయ్య పటేల్, రైతు, మానకొండూర్

భూమిలో నీళ్లు ఉండొద్దా..?

వ్యవసాయ బావుల్లో 10 హెచ్‌పీ మోటర్లు వాడితే భూమిలో (భూగర్భ) జలాలు ఉంటాయా..? తగ్గిపోయి నీళ్లు మోటర్లు పోస్తయా. విద్యుత్ సరఫరాపై అదనపు భారం పడి, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిబూడిదైతయి. చారన కోడికి భారాన మసాల అవుతుంది. కరెంటు బిల్లు ఎంత రావాలో తెలియదా. నాకున్న 2 ఎకరాల 30 గుంటల వ్యవసాయ భూమి 3 గంటల కరెంటుతో పారుతుందా..? నాలాంటి రైతులు నష్ట పోవల్సిందేనా..? 10 హెచ్‌పీ మోటర్లు నడిస్తే నీళ్లు ఉండొద్దా.. గీ మాత్రం తెలియదా..?

- బండ విజేందర్ రెడ్డి, రైతు, ముంజంపల్లి (మానకొండూర్ రూరల్)

రైతుల బతుకు ఆగమే..

మూడు గంటల కరెంట్ అయితే రైతుల బతుకు ఆగమైతది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో రైతులు ఎంతో బాగుపడ్డారు. కాల్వల ద్వారా వచ్చిన నీళ్లు, 24 గంటల కరెంట్‌తో బతుకును భరోసానిచ్చాయి. మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ అధినాయకుడు రేవంత్‌రెడ్డి, వాళ్ల నాయకులు చెప్పడం అదనపు భారం పడి, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిబూడిదైతయి. చారన కోడికి భారాన మసాల అవుతుంది. తెలంగాణలో వాళ్లు అధికారంలోకి వస్తే కరెంట్‌ను పక్క రాష్ట్రం వారికి అమ్ముకుంటరని వాళ్ల మాటలను బట్టి తెలుస్తున్నది. కాబట్టి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి, రైతులందరికీ 24 గంటల కరెంట్ కావాలి.

-భూపారపు కనకయ్యపటేల్, రైతు, పాపయ్యరావుపేట్‌టౌన్

మూడు గంటల కరంటు వస్తే వలసపోవుడే

కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు సాలంటర్రు. అలా అయితే ఎవుసం బండ్‌పెట్టుకొని పట్నాలకు వలసపోవాల్సిండ్రి. గతంలో నాకు ఉన్న నాలుగెకరాల భూమిలో వరి పంటవేస్తే కిందమడి ఎండిపోయేది. పసలకు రెండు సార్లు

మోటర్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతే ట్రాక్టర్లో వేసుకొని రిపేరు చేయించుకొని బిగించే వరకు పొలాలు నెర్రలు పట్టేవి. కరంటు కావాలని ధర్నాలు చేసే వాళ్లం. పోలీసులు కేసులు కూడా పెట్టేవారు. బావుల కాడా రాత్రి పూట పండుకుంటే పాములు, తేళ్లు పాడేవి. అరిగోస వడ్డం. పంటలు పండుతయో ఎండుతయో తెలువని పరిస్థితి ఉండేది. అలాంటిది కేసీఆర్ 24 గంటల కరంటు ఇచ్చినప్పటి నుంచి బంగారు పంటలు పండుతున్నాయి. రైతులం మూడ పూటల తింటన్నమంటే నీళ్లు, కరంటు మంచిగా ఉండడం వల్లనే. - బుడిదొడ్డి వెంకటయ్య, రైతు, మందాడిపల్లి(పూజజూరాబాద్‌రూరల్)

మళ్లీ పట్వారీ వ్యవస్థ వస్తే ఇబ్బందే

కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో నా సమస్య పరిష్కారమైంది. గతంలో నా భూమి విషయంలో సమస్య ఉండడంతో ఎన్నో సార్లు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదు. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చినాక ధరణితో నా సమస్య పరిష్కారమైంది. ఇగ ఇప్పుడు కాంగ్రెసోళ్లు ధరణి తీసేసి భూమాత పెడుతామంటున్నరు. ధరణి తీసేస్తే నాలాంటి రైతులకు అన్యాయం జరుగుతది. మళ్లి పట్వారీ వ్యవస్థ వచ్చి ఇబ్బంది అవుతుంది. మాకైతులకు ధరణియే బాగున్నది.

- అప్పని లోతోక్, రైతు, రాయికల్ (సైదాపూర్)

పైరవీలు లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నయి

ధరణితో భూ సమస్యలు లేకుండా అయ్యాయి. ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియ నిమిషాల్లోనే పూర్తవుతుంది. పారదర్శకంగా సేవలు అందుతున్నయి. రైతులు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు. అరగంటలోనే రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ పూర్తి చేసి, పట్టా పాస్ బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు అందుతున్నాయి. సమయం వృథా కాదు. ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ధరణి వచ్చాకే రైతుబంధు, రైతుబీమా వచ్చి అండగా నిలుస్తున్నయి. భూమిని అమ్మాలన్న.. కొనాలన్న ఇబ్బందులు తొలగిపోయాయి. పైరవీలు లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నయి. మళ్లా కాంగ్రెసోల్లు వచ్చి ధరణి తీసేస్తే ఆగ్గమైతం.

- పాలం కనకయ్య, రైతు, గొల్లపల్లి (తిమ్మాపూర్ రూరల్)

ధరణి ఎత్తేస్తే మళ్లీ భూ తగాదాలే

ధరణి ఎత్తేస్తే మళ్లీ భూతగాదాలే. నాడు పరిపాలించిన కాంగ్రెస్ పాలనలో రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. పట్వార్లకు చేతి వాటం ఇస్తే రికార్డులు తారుమారు చేసుకోవచ్చు. భూ రికార్డుల్లో పేర్లను, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని కాంగ్రెసోళ్ల ఆలోచన. కానీ ధరణితో ఏ రికార్డుల్లో ఎంత భూమి ఉందో.. ఎవరి పేరున ఉందో మన మొబైల్‌లోనే వివరాలు చూసుకోవచ్చు. అక్రమాలు జరిగితే మన మొబైల్‌లకు సమాచారం అందుతుంది. పట్టా చేసుకోవల్సి వస్తే యజమాని వేలి ముద్రలు అవసరం. కాబట్టి వేరే వారికి మార్పిడి చేయకుండా భద్రంగా ఉంటుంది.

- నల్ల మనోహర్‌రెడ్డి, రైతు, నడాశివపల్లి (మానకొండూర్ రూరల్)

ధరణి పోతే ఎన్కటిగోసే

- దశాబ్ది దందా వస్తది.. భూములకు రక్షణ ఉండది
- రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
- పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
- కాంగ్రెస్‌ను నమ్ము పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

ధరణి తీసేస్తే దోపిడే

ధరణి పోర్టల్‌ను తీసేస్తే రైతులు మళ్లీ దోపిడీకి గురవుతారు. కాంగ్రెస్ నేతలకు రైతులు సల్లగుండడం ఇష్టం లేదు. వానిని దోచుకోవడానికి ఆ పార్టీ నేతలకు మార్గాలు కావాలి. అందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్రు. కొత్త పోర్టల్ వస్తే రైతు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థతో భూములు తారుమారయ్యే ప్రమాదం ఉంది. లంచాలు ఇవ్వకపోతే అధికారులు పని చేయరు. గతంలో ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరుపై రాసేటోళ్లు. అలాంటి మాసినా భూతగాదాలే కనిపించేవని, అవి హత్యలకు కూడా దారితీసేవని అప్పటి రోజుల గురించి చెప్పారు. ఇప్పుడు అంతా మంచిగున్న సమయంలో కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేస్తామంటున్నారని మండిపడుతున్నారు. ధరణి ఎత్తేస్తే ఎన్కటి లెక్క దళారులే వస్తారని, మళ్లీ గొడవలు జరుగుతాయని, అరిగోస పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గురించి ఆలోచించి ధరణిని తెచ్చి భూములకు రక్షణ కల్పించి, గొడవలు లేకుండా చేసిన కేసీఆర్‌కు కర్ణకఠోరం అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'ముసుపు భూమికి సంబంధించిన ఏదైనా దస్తం కావాలంటే మా దగ్గర లేదంటూ రెవెన్యూ వాళ్లు ముప్పు తిప్పులు పెట్టిరి. ఎవరికి చెప్పుకుందామో చెప్పుకపో అన్నరు. ఏ అధికారి వద్దకు వెళ్లినా పని గాదే. ఏమున్నంటే ఆ దస్తాలు చిరిగిపోయినవి అనేటోళ్లు. నిజాం కాలం నాటి రికార్డులు మా దగ్గర ఉంటయా..? అని బెదిరింపులేటోళ్లు' అని జిల్లా రైతులు నాటి పాలనలో పడ్డ గోసను గుర్తు చేసుకున్నారు. ధరణి వచ్చిన తర్వాత ఎవరి దగ్గరకు పోవాల్సిన అవసరం లేకుండా పోయిందని, రిజిస్ట్రేషన్ అయిన వెంటనే కాగితాలు వస్తున్నాయని, తమ పాస్‌బుక్కులు పట్టుకొని పోతే చాలు ధరణిలో చూసి లోన్లు ఇస్తున్నారని సంతోష పడుతున్నారు. సుదాస్టంలోనే తమ భూములకు భద్రత ఏర్పడిందని, గ్రామాల్లో తాగుల కిరికిరి పోయిందని, ఉన్నదాంట్లో కొంత అమ్ముకుంటే.. వెంటనే మా పాస్‌బుక్కులో తగ్గి.. కొన్నోళ్ల పేరిట ఎక్కుతున్నదని, వాళ్లకు మ్యుటేషన్ అయిపోతున్నదని చెబుతున్నారు. గతంలో అమ్మినోళ్ల భూమి నుంచి కట్ అయ్యేది కాదని, కొన్నోళ్లకు ఎక్కాలంటే నెలలు తిరగాల్సి వచ్చేదని, లంచాలు ఇవ్వనిదే పని అయ్యేది కాదని, ఇటు ఏ గ్రామంలో మాసినా భూతగాదాలే కనిపించేవని, అవి హత్యలకు కూడా దారితీసేవని అప్పటి రోజుల గురించి చెప్పారు. ఇప్పుడు అంతా మంచిగున్న సమయంలో కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేస్తామంటున్నారని మండిపడుతున్నారు. ధరణి ఎత్తేస్తే ఎన్కటి లెక్క దళారులే వస్తారని, మళ్లీ గొడవలు జరుగుతాయని, అరిగోస పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గురించి ఆలోచించి ధరణిని తెచ్చి భూములకు రక్షణ కల్పించి, గొడవలు లేకుండా చేసిన కేసీఆర్‌కు కర్ణకఠోరం అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

రైతుల్ని తప్పదోవ పట్టిస్తున్నరు

ధరణి రాకముందు భూముల విషయంలో రైతులు పడే బాధలు చెప్పుకోవడానికి వీలు లేకుండా ఉండే. ఏండ్లు గడిచినా సమస్య పరిష్కారం కాక వందలాది మంది రైతులు రోడ్డున పడ్డరు. వీటన్నింటికి ధరణి అద్దుపట్ట వేయడంతో అన్నదాతలకు మేలు జరిగింది. ధరణితో ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరిగే బాధలు తప్పినయి. ఇప్పుడు ఏ రికార్డు కావాలన్నా మీసేవ నుంచి

నిమిషాల్లో తీసుకుంటున్నం. ధరణి పాసుపుస్తకంతో లోన్లు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లతో పాటు ఏ పనైనా సులువుగా అవుతున్నది. రైతు బంధు డబ్బులతో పాటు రైతుబీమా, ధాన్యం అమ్మిన డబ్బులు నేరుగా మా బ్యాంకు ఖాతాల పడుతున్నయి. గతంతో పోల్చితే ధరణితో రైతుకు మేలు జరుగుతున్నది. ఎన్నికల్లో లబ్ధి కోసం పాత రెవెన్యూ పద్ధతిని తీసుకువస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నరు.

- తుమ్మ ప్రతాప్‌రెడ్డి, రాణిపూర్ (ముకరంపుర)

కాంగ్రెసోళ్లు సోయి లేకుండా మాట్లాడుతున్రు

సక్కగా ఉన్న ధరణి గురించి కాంగ్రెసోళ్లు సోయి లేకుండా మాట్లాడుతున్రు. ధరణి తీసేత్తే భూమి పత్రాల కోసం పాత లెక్క రోజుల తరబడి ఆఫీస్ కార్యాలయం చుట్టూ తిరగాలే. గిప్పుడు మీ సేవకు వెళ్తే ఐదు నిమిషాల్లో పహాణీలు అస్తున్నయ్. ధరణిపై భట్టి విక్రమార్క మాట్లాడిన తీరును రైతులు తిప్పి కొట్టాలే. ధరణితోనే ఎవుసం భూములు పదిలంగా ఉన్నయ్. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే రైతుల బతుకులు కుక్కల చింపిన విస్తరే అయితది. అక్కరురాని పనులు కాకుండా రైతులకు ఏమైనా ఫాయిదా ఉండేటట్లు ఆలోచన చేయాలని. అడ్డదిడ్డంగా మాట్లాడుతున్న కాంగ్రెసోళ్లకు రైతులందరే దిమ్మ తిరిగి విధంగా ఎన్నికల్లో బుద్ధి చెప్పాలే.

-వంజాల కుమారస్వామి, రైతు(పూజజూరాబాద్)

మళ్లీ దరిద్రం వస్తది

ధరణి తీస్తే రైతులకు మళ్లీ దరిద్రం వస్తది. ధరణి రాక ముందు ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగేవి. లంచాలు ఇచ్చినా పనులు కాకపోయేవి. ఇప్పుడు మీసేవకు పోయి చలాన్ కట్టుకుంటే గంట సేపట్లు భూమి పట్టా అయితంది. పాత పాస్‌బుక్ ఉంటే వెంటనే సర్వేనంబర్లు ఎక్కిస్తుండ్రు. కొత్తదైతే వారం రోజుల్లో ఇంటికే బుక్ వస్తది. గతంలో పహాణీల్లో పేర్లు మాయమయ్యేవి. ఇట్లా ఎందుకు జరిగిందని పట్వారీని అడిగితే పోయిన పట్వారీ చేసిండని, ఆయనను అడిగితే నాకేం తెల్వదని ఇబ్బంది పెట్టేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో మన భూమి ఎంత ఉంది అని ఎప్పటికప్పుడు చూసుకోవచ్చు. ధరణితో రైతులకు మేలు జరుగుతుంది.

- కాశిరెడ్డి చిరంజీవరెడ్డి, రైతు, తుమ్మనపల్లి(పూజజూరాబాద్‌రూరల్)

మళ్లీ పైరవీకారుల రాజ్యమే..

నాకు 15 ఎకరాల భూమి ఉంది. మొత్తం భూమి ధరణి ద్వారా ఆన్‌లైన్‌లో ఎక్కింది. ఇప్పుడు రికార్డుల్లో భద్రంగ ఉంది. గతంల కాంగ్రెస్ పాలించినప్పుడు భూమి పట్టా పాసుబుక్కులు, పహనీలు కావాలంటే, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుండె. పట్వారీలకు పైసలు ఇస్తినే పనులు జరుగుతుండె. కాంగ్రెసు ఓటేస్తే ధరణిని తీసేసి, భూమాత తీసుకస్తామని అంటున్నరు. అట్లయితే మళ్లీ పైరవీకారుల రాజ్యమొస్తది. కాంగ్రెసోళ్లు ఇప్పుడు రెవెన్యూ రికార్డుల్లో కొలుదారు, అనుభవదారు కాలమ్ పెడతామంటున్నరు. అదే జరిగితే రైతుల బతుకులు ఆగమాగమైతయ్. ప్రస్తుత ధరణితో మా భూములకు భద్రత వచ్చింది. సర్వే నంబర్ల సాయంతో ఇప్పుడు మా భూములను మొబైల్లోనే చూసుకుంటున్నం. భూమాత పోర్టల్‌ను మాకు నమ్మకం లేదు. మళ్లీ కాంగ్రెసోళ్లు కొత్త రూల్స్ పెడుతరు. మాకు మళ్లీ కష్టాలు వస్తయ్. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధుతో మాకు పంట పెట్టుబడి సాయం అందుతున్నది. ఇప్పుడు కాంగ్రెసోళ్లు వచ్చి భూమాత అని కొత్తగా అంటున్నరు. వాళ్లు వస్తే మాకు సాయం అందుతుందనే నమ్మకం లేదు.

- గుర్రం చంద్రారెడ్డి, రైతు (చొప్పదండి)

ధరణితో రికార్డులు పదిలం

సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో భూ రికార్డులు పదిలంగా ఉన్నాయి. నాకు 5 ఎకరాల భూమి ఉంది. ధరణి రికార్డుల్లో నమోదైన నాభూమి వివరాలు నా వేలిముద్ర, అనుమతి లేకుండా రికార్డులు మార్చేందుకు ఎవరికీ సాధ్యం కాదు. కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేస్తామంటున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమాత పోర్టల్‌ను ప్రవేశపెడితే భూ రికార్డులన్నీ అస్తవ్యస్తంగా మారుతాయి. కౌలుదారు, అనుభవదారు కాలాలు పెడతామని చెప్పుతున్నరు. ప్రస్తుతం నడుస్తున్న ధరణి పోర్టల్ చాలా మంచిగా ఉంది.

-బుర్ర రమేశ్, రైతు, సిరిసేడు(ఇల్లందకుంట)